# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 305

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | గురువారం 08, మే 2025


## గీత దాటినందునే పురుమల్లపై వేటు

**ప్రతీదానికి కులాన్ని ఆపాదించడం తగదు**

**పీసీసీకి, పొన్నంకు ఏం సంబంధం?**

**రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**




రాజకీయాల్లో క్రమశిక్షణ చాలా అవసరమని.. పార్టీ నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటితే ఎవరిపైన అయినా చర్యలు తప్పకుండా ఉంటాయని రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్పష్టం చేశారు. కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడటంపై కులాల ప్రస్తావన తీసుకువస్తూ దుష్ప్రచారం చేయడం తగదని ఆయన సూచించారు. పార్టీ నాయకత్వం అవకాశం కల్పించడం వల్లే పురుమల్ల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించిందని.. బాధ్యతలను నిలబెట్టుకోలేకపోవడం వల్లే ఆయనపై వేటు వేశారే తప్ప ఇందులో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎటువంటి సంబంధం లేదని శ్రీరాం స్పష్టం చేశారు.

5




Happy Birthday
to you
Minister Saab
Ponnam Prabhakar minister for transport & bc welfare
Telangana government
...అభినందనలతో...
పొన్నం యువసేన


టీం బొమ్మ సోషల్ మీడియా
టీం బొమ్మ సోషల్ మీడియా
తెలంగాణ రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమ శాఖ మంత్రి
గౌ॥ శ్రీ॥ పొన్నం ప్రభాకర్ గారికి
జన్మదిన శుభాకాంక్షలు
బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి
మాజీ రాష్ట్ర హౌజ్ ఫెడ్ చైర్మన్,
హుస్నాబాద్ నియోజకవర్గం

# ప్రజలే.. ఊపిరి

## పోరాటాలతోనే ఎదిగిన పొన్నం

మాజీ ఎంపీ చొక్కారావు శిష్యుడిగా ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. విద్యార్థి నేతగా విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటం చేశారు. పార్టీలో.. ఇంటా బయటా.. ఎక్కడైనా ఆయన ఒక ఫైర్ బ్రాండ్. వేదిక ఏదైనా.. సమావేశం ఏదైనా.. సభ ఏదైయినా మొహమాటం లేకుండా మాట్లాడుతారు. కోపం వచ్చినా అదే తీరును ప్రదర్శిస్తారు. అనేక పదవులు చేపడుతూ రాష్ట్ర మంత్రిగా ఎదిగారు. కరీంనగర్ ఎంపీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా పనిచేశారు. ఎంపీగా పనిచేసిన కాలంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. అప్పటి బీఆర్ఎస్ అధినేత నుంచే ప్రశంసలు అందుకున్నారు. ఉమ్మడి ఏపీ సీఎంగా పనిచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డికి నమ్మిన అనుచరునిగా వ్యవహరించారు. ఆయన ప్రోత్సాహంతో ఎంపీ టికెట్ పొంది విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించారు. హుస్నాబాద్‌కు మహర్దశ వచ్చింది. నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నారు. కోట్లాది రూపాయలు నిధులు తెస్తున్నారు. హుస్నాబాద్‌కు ఇంజినీరింగ్ కళాశాల సైతం మంజూరు చేయించారు. ఆయన మరెవరో కాదు.. సీనియర్ కాంగ్రెస్ నేత.. రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్. గురువారం ఆయన జన్మదినం సందర్భంగా ప్రత్యేక కథనం..

**- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్**

### పొన్నం ప్రొఫైల్

పొన్నం ప్రభాకర్ 1967 మే 8న తెలంగాణలోని కరీంనగర్ జిల్లాలో సత్తయ్య-మల్లమ్మ దంపతులకు జన్మించారు. ఆయన హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో బిఏ మరియు ఎల్ఎల్‌బి పట్టాలను పొందారు. 2000 ఏప్రిల్ 21న ఆయన మంజులను వివాహం చేసుకున్నారు. చిన్న వయస్సు నుండే విద్యార్థి నాయకుడిగా ఆయన తన నాయకత్వ లక్షణాలను అలవర్చుకున్నారు. 1987-88 సంవత్సరాల్లో ఎస్ఆర్ఆర్ గవర్నమెంట్ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో యూనియన్ ప్రెసిడెంట్‌గా పనిచేశారు. ఈ అనుభవం ఆయన రాజకీయ జీవితానికి ఒక ముఖ్యమైన మలుపుగా నిలిచింది.

### ఒడిదొడుకులు..

ఎవరికైనా జీవితంలో ఒడిదొడుకులు ఉండటం సహజమని చెబుతారు.. కానీ పొన్నం ప్రభాకర్ వాటికి బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తారు. ఆది నుంచి రాజకీయాల్లో పోరాడుతూనే వచ్చారు. 2004లో నాటి రాజకీయాల నేపథ్యంలో ఇండిపెండెంట్‌గా కరీంనగర్ అసెంబ్లీకి పోటీ చేయాల్సి వచ్చింది. తిరిగి పార్టీలో చేరడానికి ఒక యుద్ధమే చేయక తప్పలేదు. అనంతరం అదృష్టం కలిసి వచ్చి ఏకంగా మార్క్‌ఫెడ్ చైర్మన్ వరించింది. 2009 ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ టికెట్టు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తే నాటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి నచ్చజెప్పి లోక్‌సభ స్థానానికి నిలిపారు. మధ్య తరగతి కుటుంబానికి చెందిన బలహీనవర్గాల యువ నేత కరీంనగర్ పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి గెలుపొందడం అప్పుడు ఒక రకంగా సంచలనమే. దాంతో ఎంపీల ఫోరం రాష్ట్ర కన్వీనర్ బాధ్యతలు అందుకున్నారు. తెలంగాణ ఉద్యమకారునిగా రాష్ట్ర సాధన పోరులో నిమగ్నమయ్యారు. పార్లమెంట్‌లో పెప్పర్ స్ప్రే దాడి జరిగిన తర్వాతనే బిల్లుకు ఆమోదం లభించిందంటే అందుకు పొన్నం ప్రభాకర్‌పై జరిగిన దాడి కీలకమని చెబుతారు. 2014లో తెలంగాణ రాష్ట్రం వచ్చినా ఆ క్రెడిట్ బీఆర్ఎస్ ఖాతాలో పడటంతో ఓటమి చవిచూడాల్సి వచ్చింది. అయినా వెరవకుండా పార్టీ కోసం అండగా నిలిచారు. 2018, 2019లో కరీంనగర్ అసెంబ్లీ, కరీంనగర్ లోక్‌సభకు పోటీ చేయాల్సి వచ్చింది.

### రాజకీయ రంగ ప్రవేశం

పొన్నం ప్రభాకర్ రాజకీయ జీవితం విద్యార్థి ఉద్యమాల ద్వారా ప్రారంభమైంది. ఆయన 1987–89 మధ్య కరీంనగర్ జిల్లా నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యూఐ) జిల్లా జనరల్ సెక్రటరీగా, 1989–1991లో రాష్ట్ర కార్యదర్శిగా, 1992–98 మధ్య ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడిగా పనిచేశారు. 1999–2002 మధ్య ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై, యువ నాయకులను సమీకరించి కాంగ్రెస్ పార్టీకి బలమైన యువజన శక్తిని అందించారు. 2002–03లో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా, 2002–04లో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ మీడియా సెల్ సమన్వయకర్తగా ఆయన పనిచేశారు. 2009లో కరీంనగర్ నియోజకవర్గం నుండి 15వ లోక్‌సభకు ఎన్నికయ్యారు. ఆ సమయంలో తెలంగాణ ప్రాంతం నుండి అతి చిన్న వయస్కుడైన పార్లమెంటు సభ్యుడిగా గుర్తింపు పొందారు. రైల్వే, విద్యుత్ మంత్రిత్వ శాఖ కన్సల్టేటివ్ కమిటీ సభ్యుడిగా, రసాయనాలు, ఎరువులు, కంప్యూటర్లపై జాతీయ కమిటీలలో సభ్యుడిగా, ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా ఆయన వివిధ బాధ్యతలు నిర్వహించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు. తెలంగాణ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టిన సమయంలో ఆయన క్రియాశీలకంగా వ్యవహరించారు. లగడపాటి రాజగోపాల్ చేసిన పెప్పర్ స్ప్రే దాడికి గురయ్యారు. 2014లో కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసినప్పటికీ ఓడిపోయారు.

### మలుపు తిప్పిన ఎమ్మెల్యేగా గెలుపు..

2023 సంవత్సరంలో హుస్నాబాద్ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పొన్నం ప్రభాకర్ పోటీ చేశారు. అప్పటి బీఆర్ఎస్ అభ్యర్థి ఒడితెల సతీష్ కుమార్‌పై విజయం సాధించారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. రవాణా శాఖలో అనేక వినూత్న కార్యక్రమాలు చేపట్టారు. బీసీ సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నారు. స్థానిక సంస్థలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ పొన్నం శాసనసభలో తీర్మానం ప్రవేశపెట్టారు. దీన్ని శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు మంచి పేరు తెచ్చి పెట్టింది.



### కులగణన క్రెడిట్..

అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఇ చ్చిన హామీ మేరకు ప్రభుత్వం కులగణన కు శ్రీకారం చుట్టిం ది. ఈ మేరకు విజ యవంతంగా పూర్తి చేసింది. తీర్మానం చేసి పార్లమెంట్‌కు కూడా పంపింది. ఈ మొత్తం వ్యవహారం లో మొదటి నుంచి బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ పోషించిన పాత్ర కీలకం. అసెం బ్లీలో బిల్లును ప్రతిపా దించడంలోనూ.. ఆమోదించడంలోనూ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పొన్నంకే ఆ బాధ్యతలు అప్పగించడం గమనార్హం. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీకి సన్నిహితునిగా గుర్తింపు ఉన్న పొన్నం ప్రభాకర్ పీసీసీ అధ్యక్ష పదవికి కూడా తీవ్రంగా ప్రయత్నించారు.

**రాజకీయాల్లో విలక్షణ శైలి  తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర**

**ఎంపీగా నాటి సీఎంకే వార్నింగ్  మంత్రిగా బీసీ, రవాణా శాఖలో సంస్కరణలు**

**మారిన హుస్నాబాద్ ముఖచిత్రం మహాలక్ష్మి పథకంతో మంచి పేరు**

**నేడు మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం**






### ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు..


తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు ప్రజల కోసం పనిచేయడమే పొన్నం ప్రభాకర్ ప్రత్యేకత. పదవిలో ఉన్నా లేకున్నా కూడా నిత్యం ప్రజలతో సత్సంబంధాలు నెరపడంలో ప్రభాకర్ శైలి ప్రత్యేకం. ఎంపీగా ఉన్నా కూడా ఢిల్లీ నుంచే తన నియోజకవర్గ పరిధిలోని ప్రతీ గ్రామంలోని సమస్యను తెలుసుకొని పరిష్కరించడానికి ప్రయత్నించేవారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత తనను నమ్మి గెలిపించిన హుస్నాబాద్ నియోజకవర్గానికే అత్యధిక ప్రాధాన్యతనిచ్చారు. తన స్వస్థలమైన కరీంనగర్ కు చుట్టపు చూపుగా మారారనడంలో సందేహమే లేదు. అత్యవసరమైతే తప్ప కరీంనగర్ వైపు కాకుండా నేరుగా రాజధాని నుంచే ప్రభుత్వ, పార్టీ కార్యకలాపాలను సమీక్షిస్తూ వస్తున్నారు.

# గీత దాటినందునే పురుమల్లపై వేటు


- ప్రతీదానికి కులాన్ని ఆపాదించడం తగదు
- పీసీసీకి, పొన్నంకు ఏం సంబంధం?
- రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

రాజకీయాల్లో క్రమశిక్షణ చాలా అవసరమని.. పార్టీ నిర్దేశించిన లక్ష్మణ రేఖను దాటితే ఎవరిపైన అయినా చర్యలు తప్పకుండా ఉంటాయని రాష్ట్ర హౌస్‌ఫెడ్ మాజీ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి స్పష్టం చేశారు. కరీంనగర్ అసెంబ్లీ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్‌పై సస్పెన్షన్ వేటు పడటంపై కులాల ప్రస్తావన తీసుకువస్తూ దుష్ప్రచారం చేయడం తగదని ఆయన సూచించారు. పార్టీ నాయకత్వం అవకాశం కల్పించడం వల్లే పురుమల్ల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం లభించిందని.. బాధ్యతలను నిలబెట్టుకోలేకపోవడం వల్లే ఆయనపై వేటు వేశారే తప్ప ఇందులో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎటువంటి సంబంధం లేదని శ్రీరాం స్పష్టం చేశారు. సమన్వయ లోపం ఉండకుండా అందరినీ కలుపుకుని వెళ్లడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతమని అన్నారు. తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్), వి.హన్మంతరావు, పురమల్ల శ్రీనివాస్ మున్నూరు కాపు కులానికి చెందినవారేనని తెలిపారు. అయితే తీన్మార్ మల్లన్న, పురమల్ల శ్రీనివాస్‌లను పార్టీ సస్పెండ్ చేయడాన్ని మున్నూరుకాపుకు చెందిన కొందరు నాయకులు సోషల్ మీడియాలో అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ గౌడ సామాజిక వర్గమని.. కావాలనే తమ నేతలను టార్గెట్ చేస్తున్నారంటూ మున్నూరుకాపు ప్రతినిధులు పనిగట్టుకొని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దేశానికే తెలంగాణ రోల్



మోడల్ ఉండే విధంగా కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చెప్పినట్టు ఎవరు ఎంతో.. వారికి అంత అన్న విధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ కులగణన చేపట్టిందన్నారు. కులగణన లెక్కలన్నీ తప్పుల తడకగా ఉందంటూ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటూ తీన్మార్ మల్లన్న తన న్యూస్ ఛానెల్లో కులగణన పత్రాలను కాల్చివేసి పార్టీ లైన్ దాటినపుడు చర్యలు తీసుకోకుండా ఏమి చేస్తారంటూ ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న అత్యంత సన్నిహితుడు అయినప్పటికీ పార్టీ లైన్ దాటితే ఎంత పెద్ద నాయకుడినైనా సస్పెండ్ చేయక తప్పదన్నారు. పురుమల్ల శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరిన కొద్ది రోజులకే కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జీగా నియమించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది అన్నారు. మంత్రి పొన్నం కృషి లేకుండానే పురుమల శ్రీనివాస్‌కు ఎమ్మెల్యే టిక్కెట్ వచ్చిందా అని శ్రీరాం డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం సీనియర్ నాయకుడని బహిరంగంగా అప్రతిష్ట పాలు చేస్తే పార్టీ అధిష్టానం చూస్తూ ఊరుకోదని ఆయన హెచ్చరించారు. పురుమల్ల శ్రీనివాస్ పార్టీ లైన్ పలుమార్లు దాటితే హెచ్చరించినా తీరు మార్చుకోకపోవడం వల్లనే పార్టీ సస్పెండ్ చేసిందన్నారు. వేములవాడ ఎమ్మెల్యే టిక్కెట్ ఆది శ్రీనివాస్‌కు ఇవ్వడంతో గెలుపొందిన తనకి ప్రభుత్వ విప్ ఇచ్చిందన్నారు. మంత్రి పదవి రాకుండా ఎవరూ కూడా అడ్డుకోవడం లేదని, కేవలం కుల రాజకీయాలు చేయడానికే అసత్య ఆరోపణ చేస్తున్నారని, అవి మానుకోవాలని హితవు పలికారు. వి.హన్మంతరావు, డి.శ్రీనివాస్, కె.కేశవరావులను కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షులను చేసి గౌరవించిందన్నారు. తమ తప్పులను ఒప్పుకోకుండా టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌లపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ఈ నీచ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.




MAY
08
HAPPY
BIRTHDAY
THE
PEOPLE
LEADER
తెలంగాణ రాష్ట్ర సాధనకై పార్లమెంటులో తన ప్రాణాలను సైతం
లెక్క చేయకుండా పోరాడిన ఉద్యమ నాయకుడు
తెలంగాణ రాష్ట్ర రవాణా & బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు
శ్రీ పొన్నం ప్రభాకరన్న గారికి
హృదయపూర్వక జన్మదిన
శుభాకాంక్షలు
ముత్యం శంకర్ గౌడ్ - జిల్లా అధ్యక్షుడు యూత్ కాంగ్రెస్ - కరీంనగర్ జిల్లా

# ఎన్నికలకు ముహూర్తం ఖరారు

- జూన్‌లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలకు..
- జూలై గ్రామపంచాయతీలకు..
- ఆగస్టులో మున్సిపోల్స్
- ఏర్పాట్లపై ఎన్నికల సంఘం కసరత్తు

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

రాష్ట్రంలో వాయిదా పడుతూ వస్తున్న స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చిందని తెలుస్తోంది. ఎమ్మెల్యే, ఎంపీ మినహా మిగతా పదవుల పదవీకాలం ముగిసినా ఎన్నికలు సకాలంలో నిర్వహించక వాయిదా వేశారు. దీంతో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియక రాజకీయ నేతలు ఆందోళన చెందుతున్న తరుణంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. జూన్ చివరి వారంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు నిర్వహించాలని.. జూలై మాసంలో గ్రామపంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలని భావిస్తున్నారు. కీలకమైన ఈ పదవులకు ఎన్నికలు నిర్వహించిన తర్వాత ప్రధానమైన మున్సిపల్ పాలకవర్గాలకు ఆగస్టు మాసంలో ఎన్నికలు నిర్వహించడం ద్వారా రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలన్నది ప్రభుత్వ ఉద్దేశ్యంగా తెలుస్తోంది. దీంతో కొంతకాలంగా నైరాశ్యంలో మునిగిపోయిన నేతలందరూ తిరిగి ఉత్సాహంగా రంగంలోకి దిగేందుకు సమాయత్తమవుతున్నారు. గడిచిన దశాబ్దకాలంగా బీఆర్ఎస్ అధీనంలో ఉన్న పదవులన్నింటినీ తమ ఖాతాలో వేసుకునేందుకు ఇటు కాంగ్రెస్ .. అటు బీజేపీ సన్నద్ధమవుతుండటంతో రానున్న కాలంలో జరగనున్న ప్రతీ ఎన్నికలోనూ ముక్కోణపు పోరు తప్పదని తెలుస్తోంది.

**తొలగిన అనిశ్చితి..**

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై నెలకొన్న అనిశ్చితికి తెర పడింది. సుదీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న ఎన్నికలన్నింటినీ మూడు మాసాల వ్యవధిలో పూర్తి చేసే దిశగా రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు మొదలుపెట్టింది. గ్రామపంచాయతీల పదవీ కాలం గత ఏడాది ఫిబ్రవరి మొదటి వారంలో ముగిసిపోగా.. ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం జూన్, జూలై మాసంలో ముగిసింది. మున్సిపల్ పాలకవర్గాల పదవీకాలం ఈ ఏడాది ఫిబ్రవరి నెలాఖరుతో ముగిసింది. అత్యధిక పదవులు బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్న నేపథ్యంలో అధికార కాంగ్రెస్ పార్టీ వాటిని కైవసం చేసుకునే క్రమంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును తెరపైకి తీసుకువచ్చింది. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా తీసుకొని చేపట్టిన కులగణనకు పార్లమెంట్‌లో ఆమోదింపజేసి ఎన్నికలు నిర్వహించాలని భావించింది. అయితే కేంద్ర ప్రభుత్వం కూడా దేశవ్యాప్తంగా జనగణనతో పాటు కులగణన జరిపించేందుకు మొగ్గు చూపడంతో ఇక ఎన్నికల నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు లేకుండాపోయాయి. కులగణనతో సంబంధం లేకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేసేందుకు ఎన్నికల సంఘానికి ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడ్డాయని తెలుస్తోంది.

**వ్యూహాత్మకంగానే ఎన్నికలు..**

తొలుత పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారని జోరుగా ప్రచారం జరిగింది. అయితే కాంగ్రెస్ పార్టీ నాయకత్వం మాత్రం ఈ విషయంలో వ్యూహాత్మకంగా ఆలోచన చేసిందని చెబుతున్నారు. రాజకీయాలకు అతీతంగా పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించడం వల్ల పెద్దగా ఒరిగేదేమీ లేదని.. ముందుగా ఎంపీటీసీ, జడ్పీటీసీ పదవులను కైవసం చేసుకోవడం ద్వారా జిల్లా, మండలాలపై పట్టు సాధించవచ్చన్నది ఆలోచన అని తెలుస్తోంది. దశాబ్దకాలంగా జడ్పీ, ఎంపీపీ పదవులన్నీ అత్యధికం బీఆర్ఎస్ ఖాతాలోనే ఉన్నాయి. దీంతో పంచాయతీలన్నీ కూడా గులాబీ శ్రేణులకే దక్కాయి. ఈ క్రమంలో గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పదవులన్నీ తమ ఖాతాలో వేసుకోవాలంటే ప్రణాళిక బద్దంగానే ముందుకు సాగాలనే యోచనతో కాంగ్రెస్ పార్టీ తొలుత జడ్పటీసీ, ఎంపీపీ ఎన్నికలకు మొగ్గు చూపిందని చెబుతున్నారు.

**ప్రతిష్టాత్మకంగా మున్సిపల్ ఎన్నికలు..**

బీఆర్ఎస్ హయాంలో చాలా వరకు మేజర్ గ్రామపంచాయతీలు కూడా మున్సిపాలిటీగా రూపు మార్చుకున్నాయి. అత్యధిక ప్రాంతాలు మున్సిపాలిటీలుగా ఉండటంతో చివరన నిర్వహించనున్న ఈ ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. గడిచిన రెండు ఎన్నికల్లోనూ సత్తా చాటుకోలేక చతికిలపడిన కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తే రాబోయే కాలంలో ప్రతిపక్షాలకు గట్టి జవాబు ఇవ్వలేమనే ఆలోచనతో ఆ దిశగా కార్యాచరణను సిద్ధం చేస్తున్నారని తెలుస్తోంది. ఒకవైపు బీజేపీ నుంచి గట్టి పోటీ నెలకొని ఉండటం... బీఆర్ఎస్ ఇటీవలే భారీ బహిరంగసభను విజయవంతం చేసి తమ ఉనికిని తేటతెల్లం చేసిన నేపథ్యంలో త్వరలో జరగనున్న ఎన్నికలన్నీ కూడా హోరాహోరీగా సాగడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.



# వివాదాస్పదమైన ప్రొఫెసర్ పోస్టింగ్

- మండిపడుతున్న బీజేపీ శ్రేణులు
- పోస్టు తొలగించినా వదలని నెటిజన్లు
- చర్యలకు ఎమ్మెల్యే రాజాసింగ్ డిమాండ్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)


శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్, తెలంగాణ విద్యా కమిషన్ అడ్వయిజరీ కమిటీ సభ్యురాలు సూరెపల్లి సుజాత మరోసారి వివాదాస్పదమయ్యారు. గతంలో యూనివర్సిటీలో పలు వివాదాస్పద అంశాల్లో జోక్యం చేసుకున్న విషయం తెలిసిందే. సూరెపల్లి సుజాత మొదటి నుంచి హిందూత్వ వ్యతిరేకిగా ప్రచారం జరిగింది. శాతవాహన యూనివర్సిటీలో ఏబీవీపికి వ్యతిరేకంగా విద్యార్థులను ప్రొత్సహించే వారనే ఫిర్యాదులు ఉన్నాయి. గతంలో ప్రస్తుత కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కూడా సుజాతతో గొడవ పడ్డారని తెలుస్తోంది. శాతవాహన యూనివర్సిటీలోనే భరతమాత చిత్రపటాన్ని దగ్ధం చేసిన వైనాన్ని వ్యతిరేకిస్తూ ఏబీవీపీ కార్యకర్తలతో కలిసి బండి సంజయ్ యూనివర్సిటీ వద్ద ఆందోళనకు దిగారు. రచయిత, కవయిత్రి అయిన సుజాత ఏ అంశమైన విస్పష్టంగా కుండబద్దలు కొట్టినట్టు సోషల్ మీడియా వేదికగా పలు సందర్భాల్లో తేల్చిచెప్పడం వల్ల గత బీఆర్ఎస్ పాలనలో ఆమె పలుమార్లు ఇబ్బందులు చవిచూడాల్సి వచ్చింది. ఇటీవలే తెలంగాణ విద్యాకమిషన్ అడ్వయిజరీ కమిటీ సభ్యురాలిగా నియామకమైన సుజాత యుద్ధానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా పోస్టు చేసిన అంశాన్ని బీజేపీ తప్పుపట్టింది. ఆమెకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున కామెంట్లు వస్తుండగా.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ తక్షణమే ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ డిమాండ్ చేశారు.

**సుజాత పెట్టిన పోస్ట్ ఏంటంటే?**

పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించిన భారతదేశం ఆ ఆపరేషన్‌కు ఆపరేషన్ సిందూరం అని పేరు పెట్టింది. దీనిని ఉద్దేశించి సుజాత ఫేస్ బుక్‌లో సిందూరం అంటే రక్త సింధూరమా.. నేనేదో భక్తి, పూజ, శుభానికి సంకేతం అనుకునేదాన్ని...యుద్ధాలు శవాలను, శకలాలను మిగులుస్తాయి కానీ శాంతిని కాదు... అని పోస్టు చేశారు.

**భగ్గుమన్న బీజేపీ..**

యావత్ భారతావని ఆపరేషన్ సింధూర్‌ను అభినందిస్తుంటే రాష్ట్రంలోని కొందరు అర్బన్ నక్సలైట్లు దేశద్రోహ భావజాలాన్ని బయటపెట్టుకుంటున్నారని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడ్డారు. ఆపరేషన్ సింధూర్ ను విద్యాకమిషన్ సభ్యురాలు, శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి ఎగతాళి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆమెపై చర్య తీసుకోవాలని... లేకుంటే రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆమె అభిప్రాయాన్ని సమర్థిస్తుందని భావించాల్సి వస్తుందని రాజాసింగ్ హెచ్చరించారు. టెర్రరిస్టుల ఇంట్లో దూరి కాల్చి చంపుతున్న ఆపరేషన్ సింధూర్ ను ప్రతి భారతీయుడు గర్వంగా ఫీలవుతున్నారన్నారు. 26 మంది మహిళల సింధూరాన్ని తుడిచేసిన నాడు ఇలాంటి అర్బన్ నక్సల్స్ ఎందుకు స్పందించలేదని రాజాసింగ్ నిలదీశారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ లో ఉన్న టెర్రరిస్టులు, వాళ్లకు మద్దతు తెలిపే అక్కడి ప్రభుత్వం గజగజ వణికిపోతున్నదని.. ఇది చాలదా.. సగటు భారతీయుడు గర్వంగా తలెత్తుకోవడానికి అని ఆయన ప్రశ్నించారు. ప్రశ్నించారు. ఒకవేళ ఆమె వ్యాఖ్యలను దేశద్రోహంగా భావిస్తే వెంటనే సుజాతను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సరిహద్దులో కొందరు టెర్రరిస్టులు మనపై దాడి చేస్తుంటే, అంతకంటే ఎక్కువ మంది దేశం లోపలే ఉండి, దేశాన్ని బలహీనపరుస్తున్నారని దుయ్యబట్టారు. టెర్రరిస్టులను కాల్చి చంపినట్టుగానే, ఒక్కొక్క దేశద్రోహిని కూడా అదే స్థాయిలో చర్య తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ముందు నుంచి అర్బన్ నక్సలైట్లను పెంచిపోషిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా దేశ ప్రజల వైపు నిలబడాలంటే అలాంటి వాళ్లను దూరం పెట్టాలని లేకుంటే దేశ ప్రజలే కాంగ్రెస్ ను బొంద పెడుతారని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ వార్త విని పహల్గాం ఉగ్రదాడిలో భర్తలను కోల్పోయిన మహిళలు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. వాళ్లకు టెర్రరిస్టులు చేసిన అన్యాయానికి భారత సైన్యం తగిన జవాబు చెప్పినట్టుగా వారు భావిస్తున్నారని తెలిపారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమయంలో భారత సైన్యం చేపట్టే ప్రతి చర్యకు అండగా నిలవాలని ఆయన కోరారు. ఇప్పుడు కూడా ఎవరైనా భారత సైనికులు ఆత్మ స్థైర్యం దెబ్బతినేలా మాట్లాడినా, వ్యవహరించినా, వాళ్లను ప్రజలు బట్టలూడగొట్టి తరిమికొడతారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని రాజాసింగ్ హెచ్చరించారు.









## ప్రజలు ఇబ్బంది పడకుండా సేవలు అందించాలి

**చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**గంగాధర మండలంలో సుడిగాలి పర్యటన**

**చొప్పదండి, ఎలగందల్ టైమ్స్:** ప్రజలు ఇబ్బందులు పడకుండా అధికారులు సేవలు అందించాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. గంగాధర మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం, సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. తహసిల్దార్ కార్యాలయంలో కులం, ఆదాయ సర్టిఫికెట్ల జారీ, పెండింగ్ మ్యూటిషన్లు, రేషన్ కార్డుల జారీ, భూ సమస్యల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నెల రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్న సందర్భంగా విద్యార్థులు ఇబ్బంది పడకుండా సర్టిఫికెట్లు జారీ చేయాలని సూచించారు. ప్రజా పాలనలో ఇచ్చిన దరఖాస్తుదారులు అర్హులైన వారికి రేషన్ కార్డులు అందజేయాలన్నారు. గంగాధర సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం శిథిలావస్థకు చేరుతుందని ఎమ్మెల్యేకు ప్రజలు వివరించారు. ఏడాది క్రితం నిధులు కేటాయించి భవనానికి మరమ్మతులు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయానికి స్వంత భవనాన్ని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. గంగాధర మండల పరిషత్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత శ్రీనివాస్ రెడ్డి, గంగాధర సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్, యూత్ కాంగ్రెస్ చొప్పదండి నియోజకవర్గం అధ్యక్షుడు వోడ్నాల యగ్నేష్, నాయకులు వేముల అంజి, ముద్దం నగేష్, దాతు అంజి, బైరిశెట్టి సంపత్, కర్ర కార్తీక్ రెడ్డి, ఆకుల అంజయ్య, గంగాధర ప్రవీణ్, పెంచాల చందు, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌కి సన్మానం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కులగణనకు సహకరించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానం చేశారు. దేశవ్యాప్తంగా జనగణనతోపాటు సమగ్ర కుల గణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ అసెంబ్లీ పంపిన బిల్లును కేంద్రం ఆమోదించెలా చొరవ చూపాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. కులగణనపై సానుకూల వైఖరి ఉంటే తెలంగాణ ప్రభుత్వం పంపిన 42 శాతం బిల్లును ఆమోదించి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్లో చేర్చి చట్ట రూపంలోకి తీసుకు రావాలని వారిని కోరారు. దానికి సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా అమలు అయ్యాలా చూస్తానని హోంశాఖ సహాయ మంత్రివర్యులు బండి కుమార్ హామీ ఇచ్చారు.



# ప్రజల చెంతనే సమస్యల పరిష్కారం



- ప్రజల ముంగిట సంక్షేమ పథకాలు
- ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
- రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబులాపూర్‌లో ఎమ్మెల్యే ఆన్ వీల్స్

**ఇల్లంతకుంట, ఎలగందల్ టైమ్స్:** ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గ్రామాలకు వెళ్లి పరిష్కరించడమే కాకుండా ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నామని మానకొండూర్ ఎమ్మెల్యేడాక్రర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట్, వెల్జీపూర్, ఓబుళాపూర్ గ్రామాల్లో ఆయన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం చేపట్టినట్టు వివరించారు. అంతే కాకుండా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం వివిధ వర్గాల కోసం ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజల వద్దకు తీసుకు వెళతానని, తద్వారా ఆయా పథకాల ద్వారా లబ్ధిపొందేలా ప్రజలకు అవగాహన కల్పిస్తాన న్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, ప్రాథమిక ఆరో గ్య కేంద్రం వైద్యురాలు జీవనజ్యోతి,ఐకేపీ ఏపీవో కె.వాణిశ్రీ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాద వ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, సురేందర్ రెడ్డి, బి.శంకర్, గుండా వెంకటేశం, కేశవరెడ్డి, వీరేశం, కంకణాల రాంప్రసాద్, ఎం.బాల్ రెడ్డి, పర్షరాములు, స్వామిరెడ్డి, బొజ్జ శ్రీనివాస్,బాలయ్య, ఎడ్ల నితీష్ , కె.ప్రవీణ్ ఎం.శ్రీనివాస్, సోమిరెడ్డి అనిల్, నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఇల్లంతకుంట మండలం వెల్జీపూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శంకుస్థాపనలు చేశారు. గ్రామంలో నిర్మించతలపెట్టిన అంగన్ వాడీ కేంద్ర భవనానికి భూమి పూజ చేశారు. అలాగే చౌడాళమ్మ గుడిలో బోర్ వెల్ ప్రా రంభించారు. ఓబులాపూర్ గ్రామంలో రెడ్డి సంఘ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.

## విద్యారంగ సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్ హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ ఉద్యమాల కేంద్రం నుండి మొదటిసారిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన ఎస్ రజనీకాంత్ గారికి కరీంనగర్ జిల్లా కమిటీ ప్రత్యేక విప్లవ అభినందనలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో విద్యారంగ సమస్యలపైన పోరాటాలకు సన్నద్ధం కావాలని విద్యార్థులోకాన్ని కోరడం జరిగింది. అదేవిధంగా ముఖ్యఅతిథులు రజనీకాంత్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలో కాలేజీ కమిటీ నుండి అనేక పోరాటాలు చేస్తూ జిల్లా కార్యదర్శిగా పనిచేసి ఖమ్మంలో జరిగిన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఐదో మహాసభలలో రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నిక కావడం నాకు చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు. విద్యారంగ సమస్యల పైన భవిష్యత్తులో ఉద్యమాలకు విద్యార్థిలోకం సిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కంపెల్లి అరవింద్ జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్ బోగేష్ జిల్లా కమిటీ సభ్యులు మానస రాకేష్ సందేశ్ దీక్షిత్ పాల్గొన్నారు.



## డ్రగ్స్ నిర్మూలన సామాజిక బాధ్యత


**హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ చైర్మన్ కవ్వా లక్ష్మారెడ్డి**

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్రలో భాగంగా చిగురుమామిడి మండలంలో రెండవ రోజు ముదిమాణిక్యం, రామంచ, చిన్న ముల్కనూర్, కొండాపూర్ గ్రామాలలో జేఏసీ, ఐకెపి మహిళా సంఘాల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. తెలంగాణ సాంస్కృతిక కళాకారుల చైతన్య గీతాల అనంతరం జేఏసీ బాధ్యులు ఈ గ్రామాలలో డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలు, లోకజ్ఞానం లేనటువంటి విద్యార్థులకు, నూతన జీవితాలను ప్రారంభించే యువతకఈ డ్రగ్స్‌ను అంటిపెట్టుకొని రేపటి దేశానికి పాలకులుగా, ఉద్యోగులుగా, రాజకీయ నాయకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగవలసిన యువత అర్ధాంతరంగా చనిపోవడం కుటుంబాలలో కడువిషాదాన్ని నింపుతుందన్నారు. కార్యక్రమంలో హుస్నాబాద్ జేఏసీ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, నియోజకవర్గం కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేప్యాల ప్రకాష్, లోడీ సంస్థ ప్రతినిధులు ఉప్పుల కుమారస్వామి,గాండ్ల పద్మ,జేఏసీ బాధ్యులు డాక్టర్ ఎదులపురం తిరుపతి, వేముల జగదీష్, తాళ్లపల్లి జగన్, తాళ్లపల్లి ప్రభాకర్, ఎర్ర కార్తీక్, సీసీ గంప సంపత్, జగన్ గౌడ్, రమేష్, లక్ష్మారెడ్డి, అచ్చ రవి, గాజుల శ్రీలక్ష్మి, రాజేశం మాజీ ఎంపిటిసి, బాబు, వేణు చిన్న మూల్కనూర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వెంకటేశం సిపిఐ కార్యదర్శి, పైసం లత, మంజుల, వంగ మల్లేశం మాజీ సర్పంచ్, మలత, తవటం సుజాత తదితరులు పాల్గొన్నారు.



## అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన సత్తు మల్లేష్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ అడిషనల్ కలెక్టర్ ప్రఫూల్ దేశాయ్‌ని కలిశారు. కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థలో ఉద్యోగ నియామకాల గురించి, నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనుల గురించి అడిషనల్ కలెక్టర్‌తో చర్చించారు.








## రేషన్ కార్డుల వెరిఫికేషన్ పారదర్శకంగా చేయాలి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రేషన్ కార్డు లబ్ధిదారుల వెరిఫికేషన్‌ను పారదర్శ కంగా నిర్వహించాలని నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. కరీంనగర్ నగరంలో బుధవారం కమీషనర్ చాహత్ బాజ్ పాయ్ 53, 59,60 డివిజన్లలో పర్యటించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నేపథ్యంలో అధికారులు చేస్తున్న వెరిఫికేషన్‌ను స్వయంగా తనిఖీ చేసి పరిశీలించారు. రేషన్ కార్డు లబ్ధిదారుల ఎంపికలో జాబితా ప్రకారం ఇంటింటికి తిరుగుతూ.. ఫీల్డ్ లెవల్‌లో వెరిఫికేషన్ నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. డిప్యూటీ కమీషనర్ ఖాధర్ మొహియుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం అమలులో భాగం గా పైలట్ మండలంలోని గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ రెవెన్యూ సదస్సులలో భాగంగా బుధవారం కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలం ఎక్లాస్ పూర్, రాయికల్ గ్రామాలలో గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన సదస్సులకు కలెక్టర్ హాజరయ్యారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. భూ భారతి చట్టంపై అవగాహన కల్పించి, రైతుల సందేహాలను నివృత్తి చేశారు. భూ సమస్యలు పరిష్కరించి, రైతులకు వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం భూభారతి చట్టం అమలు చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్ ల వద్ద సదుపాయాలు, సిబ్బంది పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్ణీత ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని ఆదేశించారు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలిస్తూ, సత్వర పరిష్కారానికి అనువుగా ఉన్న వాటిని తహసీల్దార్ దృష్టికి తెచ్చి పరిష్కారం జరిగేలా చూడాలన్నారు. ఈ సదస్సులలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ మహేశ్వర్, తహసిల్దారులు కనకయ్య, శ్రీనివాస్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.





## డ్రైనేజీల్లో సిల్ట్ తొలగించండి

**గందె మాధవి వినతి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలోని మురుగుకాలువల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించడం లేదని.. తక్షణమే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ గందె మాధవి మహేష్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆమె కమిషనర్ కు ఒక వినతి పత్రం సమర్పించారు. పలు డివిజన్లలోని డ్రైనేజీలు సిల్ట్ తో కొంతకాలంగా నిండిపోయి ఉన్నాయని తెలిపారు. అంతర్గత వీధుల నుంచి వచ్చే వరద నీరు ప్రధాన మురుగు కాల్వల ద్వారా నీరు క్రింది ప్రాంతానికి వెళ్ళేందుకు పేరుకుపోయిన సిల్ట్ అడ్డుగా ఉండటం వల్ల ఇబ్బందికరంగా మారిందని తెలిపారు. శాతవాహన యూనివర్సిటీ, విద్యానగర్‌బీ భాగ్యనగర్, చైతన్యపురి, పారమిత, కేడీఆర్ పార్కు నుంచి జ్యోతినగర్ శివ థియేటర్ నుండి కలెక్టరేట్ వరకు సిల్ట్ పూర్తిగా నిండిపోయిందన్నారు. వర్షాకాలం రానున్నందున ముందు జాగ్రత్తగా సిల్ట్ ను తొలగించే పనులకు టెండర్ నిర్వహించాలని సూచించారు.



## ప్రభుత్వమే వేడుకలు నిర్వహించాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** మే 22న మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137వ జయంతిని మాతా శిశు చౌరస్తాలో ప్రభుత్వమే జయంతి వేడుకలు నిర్వహించాలని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులకు అధికారులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పురపాలక సంఘం కమిషనర్ చౌహాన్ పామబాయి సోషల్ వెల్ఫేర్ డిడి పి.పవన్ కుమార్‌ను కలిసి బుధవారం వినతిపత్రం అందించారు. జేఏసీ చైర్మన్ బొగ్గుల మల్లేశం, జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య, మాల సంఘ నాయకులు దండి రవీందర్, మద్దెల రాజేందర్, జంజిపల్లి వివేక్, మహేష్ పాల్గొన్నారు.



## శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ ఇంగ్లీష్ నోట్స్ ఆవిష్కరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** డిగ్రీ ఇంగ్లీష్ పేరుతో 2,4,6 వ సెమిస్టర్ డిగ్రీ విద్యార్థుల కు ఉపయోగపడే ఇంగ్లీష్ నోట్స్ ఈ రోజు శాతవాహన యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని వివేకానంద డిగ్రీ, పీజీ కాలేజీ సీనియర్ ఆంగ్ల అధ్యాపకుడు, హమ్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆచార్య ఉమేష్ కుమార్ గారు మాట్లాడుతూ అందరికి సులభంగా అర్థమయ్యే విధంగా దీనిని రూపొందించడం అభినందనీయం. ఇంగ్లీష్ అంటే భయం వీడి విద్యార్థులు ఇంగ్లీషులో మాట్లాడే ప్రావీణ్యతను పెంపొందించు కోవాలని సూచించారు. ఈ సందర్భంగా సాగర్ ను అభినందించారు. ధనపురి సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి ఈ ఇంగ్లీష్ నోట్స్ చదివి మంచి మార్కులు సాధించాలి అని తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ ను కళాశాల కరెస్పాండెంట్ వి. ఆగం రావు,ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్ ఏ సి ఓ బి. సంపత్ కుమార్ ఏవో బి.శ్రవణ్ కుమార్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, రిజిస్టర్ ప్రొఫెసర్ జే రవికుమార్‌ఓ. ఎస్ .డి. ప్రొఫెసర్ హరికాంత్ మహేందర్ పాల్గొన్నారు.

## రూరల్ సీఐగా నిరంజన్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ (సీఐ)గా ఏ. నిరంజన్ రెడ్డి బుధవారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జరిగిన బదిలీలలో సీఐ ప్రదీప్ ఐజీ కార్యాలయానికి బదిలీ కావడంతో, వారి స్థానంలో నిరంజన్ రెడ్డి నియమిస్తూ పోలీస్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన స్వాగత కార్యక్రమంలో సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండదు. ప్రజల భద్రత మా ప్రథమ కర్తవ్యంగా తీసుకుంటాము. గంజాయి అక్రమ రవాణా, పేకాటరాయులు, ఇసుక మాఫియా తదితర అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## జన్మదిన వేడుకలకు దూరం

**కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రస్తుతం మన భారతదేశ సరిహద్దులలో టెర్రరిజం అంతం చేయడానికి ఆపరేషన్ సింధూర్ ద్వారా జరిగిన సైనిక చర్యకు పూర్తిస్థాయిలో సైనికులకు బాసటగా నిలవాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తెలిపారు. వారి లక్ష్యసాధనలో వారికి మనో ధైర్యం కల్పించి విజయం చేకూరాలని ఆపద్బాంధవుడు ఏడు కొండల వేంకటేశ్వర స్వామిని వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించుటకు మనం ప్రభుత్వానికి అండగా నిలవాలి. ఎటువంటి విపత్కర పరిస్థితుల కైనా సిద్ధంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంలో తన జన్మదినాన్ని పురస్కరించుకొని కరీంనగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ కార్యకర్తలు గాని, అభిమానులు గానీ ఎటువంటి వేడుకలు నిర్వహించవద్దని కోరారు. వీలైతే రక్త శిబిరం నిర్వహించి రక్త సేకరణ చేయాలని సూచించారు.

## డంపు యార్డు ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దంపుయార్డును ప్రక్షాలన చేసేందుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు తీస్కుంటున్నట్లు కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ తెలిపారు. కరీంనగర్ నగరంలోని బైపాస్ రోడ్డులో గల నగరపాలక సంస్థ చెత్త డంపింగ్ యార్డును అధికారులతో కలిసి సందర్శించారు. డంపింగ్ యార్డు ప్రస్తుత పరిస్థితిని తనిఖీ చేసి పరిశీలించారు. దంపు యార్డు ప్రక్షాలనలో బాగంగా గతంలో ఏర్పాటు చేసిన బయోమైనింగ్ ప్రక్రియతో పాటు స్థానికంగా ఉన్న డీఆర్ సీసీ సెంటర్ ను తనిఖీ చేశారు. బయోమైనింగ్ ప్రాసెస్ పై అధికారులకు, ఏజెన్సీ కాంటాక్టర్ కు సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. దంపు యార్డుకు వస్తున్న చెత్తను తగ్గించేందుకు తీస్కోవల్సిన చర్యల పై అధికారులు, సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఈఈ సంజీవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాల కరపత్రం ఆవిష్కరించిన గంగుల

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** బద్దిపల్లి గ్రామం లో ఈ నెల 17 నుండి 19 సోమవారం వరకు జరిగే శ్రీ అలివేలు మంగ పద్మావతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల ప్రచార కర పత్రాన్ని మాజీ మంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ బుధవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, తాండ్ర శ్రీనివాస్, పోరెడ్డి నరేందర్, రాచమల్ల నితిన్ రెడ్డి,రాచమల్ల మనోజ్, కూన నాగరాజు,తాండ్ర నారాయణ, తాండ్ర రమేష్, తాండ్ర సతీష్ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.